ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
16+4
శనివారం 25 ఆగస్టు 2018

# ఆధునిక సాంకేతికతో రోగ నిర్ధారణ సులువు

## డాక్టర్ కమలేష్ సర్కార్

**జేఎన్టీయూకే, ఆగస్టు 24:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల రోగ నిర్ధారణ, నివారణ సులభమైందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపేషనల్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కమలేష్ సర్కార్ పేర్కొన్నారు. జేఎన్టీయూకేలోని అలూమ్ని ఆడిటోరియంలో రెండు రోజులపాటు ఎన్విరాన్‌మెంటల్ ఆక్యుపేషనల్ హెల్త్ సేఫ్టీ అండ్ టెక్నాలజీస్ అంశంపై నిర్వహించనున్న చర్చాగోష్ఠిని డాక్టర్ కమలేష్ సర్కార్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ పూర్ణానందం , ఎస్పీ విశాల్‌గున్ని, కేఎస్‌పీఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం, మురళీధర్, ఐసీఎంఆర్ శాస్త్రవేత్త డాక్టర్ బి.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. చర్చాగోష్ఠికి జేఎన్టీయూకే స్కూల్ ఆఫ్ హెల్త్‌సైన్సెస్ రీసెర్చ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ పీఎస్ ప్రసాద్ స్వాగతం పలికారు. ఇండో అమెరికన్ సొసైటీ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్ సభ్యుడు, కార్యదర్శి డాక్టర్ ఎంకె ప్రసాద్ అధ్యక్షత వహించారు. డాక్టర్ కమలేష్ సర్కార్ మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం రోగికి వచ్చిన జబ్బును కనుగొనడం, పరిష్కరించడం కొంచెం కష్టమయ్యేదని, ప్రస్తుతం చాలా సులువు అయిందన్నారు. ఆధునిక వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చేకూరడంతో సాంకేతిక ఉపయోగం ఎంతో అవసరమైందని తెలిపారు. బయోమెడికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ వల్ల వైద్య వృత్తి సులభమైందన్నారు. భవిష్యత్‌లో జీన్‌రిప్లేస్‌మెంట్, స్టెమ్‌సెల్ థెరపీ వల్ల ముందుగానే వ్యాధులను కూడా కనిపెట్టి అందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. రెక్టార్ పూర్ణానందం మాట్లాడుతూ పరిశ్రమల్లో కార్మికుల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆక్యుపేషనల్ హెల్త్ సేఫ్టీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్పీ గున్ని మాట్లాడుతూ ఎటువంటి విపత్తు జరిగినా ముందుగా స్పందించేంది పోలీసు అధికారులేనని ప్రతి ఒక్కరూ వారికి సహకరించి ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యురాలు సురేఖ, వర్సిటీ ప్రోగ్రామ్ డైరెక్టర్లు, అధ్యాపకులు, అధికారులు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ విశాల్‌గున్ని, రెక్టార్ పూర్ణానందం